క్లుప్తంగా

ఎన్నిక


బుర్రా రాజుగౌడ్

నర్మెట: కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్‌గా మచ్చుపహాడ్‌కు చెందిన బుర్రా రాజుగౌడ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు జిల్లా కన్వీనర్ పిట్టల సత్యం, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శివరాజ్ యాదవ్, మండల అధ్యక్షుడు జంగిటి అంజయ్య, జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు గొల్లపల్లి కుమార స్వామిలకు ఈసందర్భంగా ధన్యవాదములు తెలిపారు.

నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా యాకస్వామి..



కొడకండ్ల: పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కొడకండ్ల మండలం రామవరం గ్రామానికి చెందిన నక్క యాకస్వామి యాదవ్ నియమితులయ్యాడు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నవీన్, వంశీలతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం


పరకాల శ్రీనివాస్‌గౌడ్

జనగామ: టీడీపీ తెలంగాణ రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా జనగామ పట్టణానికి చెందిన పరకాల శ్రీనివాస్ గౌడ్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పూర్వ వైభవానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర బీసీ సెల్‌లో అవకాశం కల్పించిన జాతీయ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, కాసాని, భువనగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కుందారపు కృష్ణచారి, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీష్, పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆషాడ మాస శాకంబరీ ఉత్సవాలు



దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూరులోని శివాలయంలో ఆషాడ మాసం పురస్కరించుకొని శాకంబరీ ఉత్సవాలను నిర్వహించారు. శ్రీ భక్తరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో పూజారి మోటకోడూరు శ్రీనివాసశర్మ పర్యవేక్షణలో స్వామివారిని కూరగాయలతో అలంకరించి అభిషేకం, అన్న పూజ చేశారు. అనంతరం భజన మండలి ఆధ్వర్యంలో ఆధ్యాత్మికత చింతన పెంపొందించే కీర్తనలు చేశారు. సర్పంచ్ ఆకవరం సృజనాపెద్దారెడ్డి, బుక్క వెంకన్న. జోగు బిక్షపతి. భజన మండలి రాష్ట్ర శాఖ అధ్యక్షులు మాన్యపు సిద్దేశ్వర్, మండల శాఖ ప్రతినిధి ఎం నరసయ్య, పి శేఖర్, మహిళా భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స అందించడంలో వైద్యసిబ్బంది నిర్లక్ష్యం



జఫర్‌గఢ్: రోగులకు చికిత్స అందించడంలో ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తాటికాయల రాజేందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జఫర్‌గఢ్ శివారు వడ్డెగూడానికి చెందిన తాటికాయల రాజేశ్వరి అనే యువతిపై వేడినీరు పడి శరీరంపై గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ అస్పత్రికి తరలించడం జరిగిందన్నారు. ఆస్పత్రిలో స్టాఫ్‌నర్సు, వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ సకాలంలో స్పందించలేదన్నారు. కాలిన గాయాలతో యువతి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయం తెలుసుకొని హెడ్‌నర్సు తులసిని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాదానం ఇచ్చారన్నారు. పేరుకే 30 పడకల ఆస్పత్రి అని, సరిపడా వైద్యులు, సిబ్బంది లేరని చెప్పారు. ఆస్పత్రి స్థాయికి తగిన కనీస వసతులు కూడా లేవన్నారు. ఇప్పటికైనా వైద్యులు, సిబ్బందిని నియమించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. అనంతరం గాయపడిన రాజేశ్వరికి వైద్య సిబ్బంది చికిత్స అందించి ఇంటికి పంపించారు.

టెన్షన్.. టెన్షన్

- బదిలీలు, పదోన్నతులపై నేడు తీర్పు
- జిల్లాలో 1,434 మంది ఉపాధ్యాయుల ఎదురుచూపులు

జనగామ: బదిలీలు, పదోన్నతులపై కోర్టు నేడు (సోమవారం) తీర్పు వెలు వరించనున్న నేపథ్యంలో ఉపాధ్యాయుల్లో టెన్షన్ టెన్షన్ నెలకొంది. నాలుగు నెలల ఎదురుచూపులకు మోక్షం కలిగేనా.. లేదా అనే సందిగ్ధంలో టీచర్లు ఉన్నారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా నుంచి కొత్తగా 23 జిల్లాలు ఏర్పడిన తర్వాత... స్పౌజ్‌తో పాటు (భార్యా, భర్తలు ఒకే చోట పని చేయడం), గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలకు 10 పాయింట్లు అదనంగా ఇవ్వడంపై పలువురు కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ఏడాది ఫిబ్రవరి 14న బదిలీలు, పదోన్నతులపై కోర్టు స్టే ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా బదిలీలు.. పదోన్నతుల కోసం ఉపాధ్యాయులు ఎదురుచూస్తు న్నారు. కోర్టు స్టే ఇవ్వడంతో ఏళ్ల తరబడి ఒకేచోట పని చేస్తున్నారు. 2011 ఆ తర్వాత 2018లో బదిలీల ప్రక్రియ జరిగిన తర్వాత... మళ్లీ అవకాశం రాలేదు. 2018 నాటికి సర్వీసులో 8 ఏళ్లు నిండని ఉపాధ్యాయులు... 13 ఏళ్ల పాటు అక్కడే పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ ఏడాది బదిలీలు, పదోన్నతులకు అవకాశం కల్పిస్తూ... టీచర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఈ ప్రక్రియ ముగిసన తర్వాత బదిలీలు, పదోన్నతులు ప్రారంభించేలోగా పలువురు కోర్టును ఆశ్రయించడంతో బ్రేక్ పడింది. చిన్న జిల్లాల ఏర్పాటుకు ముందు ఉమ్మడి జిల్లా పరిధి రవాణా పరంగా దూరంగా ఉండడంతో భార్యాభర్తలు ఒకే చోట పనిచేసేందుకు స్పౌజ్ చట్టాన్ని తీసుకువచ్చారు. బదిలీలు, పదోన్నతులు జరిగిన సమయంలో స్పౌజ్ ద్వారా వీరికి 10 మార్కులు అదనంగా ఇస్తారు. దీంతో ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనియన్లలో పని చేసే అధ్యక్ష, కార్యదర్శులకు సైతం పై నిబంధనలు వర్తింప జేశారు. చిన్న జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత, జిల్లా కేంద్రం నుంచి మండలాలు.. గ్రామాల దూరభారం తగ్గిపోవడంతో... స్పౌజ్, యూనియన్ బాధ్యులకు 10 పాయింట్లు అవసరం లేదని కోర్టుకు వెళ్లారు. దీనిపై కోర్టులో వాదనలు జరుగగా, తీర్పు రిజర్వులో ఉంచారు.

బదిలీలు, పదోన్నతుల కోసం ఎదురుచూపులు

జిల్లాలో 1,434 మంది బదిలీలు, పదోన్నతుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 37 గెజిటెడ్ హెచ్‌ఎం, 533 మంది స్కూల్ అసిస్టెంట్, సమాన స్థాయిలో 864 మంది ఎస్జీటీ (ల్యాంగ్వేజ్ పండింట్, పీఈటీ)లు ఉన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ నిబంధనల మేరకు ఉపాధ్యాయులు ఒకే చోట 8 ఏళ్ల పాటు పని చేయవచ్చు. ఉమ్మడి రాష్ట్రంలో 2011లో బదిలీల పక్రియ చేపట్టిన తర్వాత, ప్రత్యేక రాష్ట్రంలో మొదటిసారిగా 2018లో జరిగింది. అప్పటి వరకు ఏడున్నర ఏళ్లు పూర్తి చేసుకున్న టీచర్లు, ప్రస్తుతం పనిచేసే బడుల్లోనే ఉండిపోయారు. 2011 నుంచి 2023 వరకు పరిశీలిస్తే.. జిల్లాలో సుమారు 470 మంది ఉపాధ్యాయులు గడిచిన 13 ఏళ్లుగా ఒకే చోట పని చేస్తున్నారు. బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ పూర్తయితే జిల్లాలో 350 టీచర్ పోస్టులు ఖాళీ కానున్నాయి.



ప్రభుత్వం చొరవ తీసుకోవాలి



బదిలీలు, పదోన్నతులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని, ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పిస్తూ బదిలీలు చేపట్టాలి. అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో బోధన కుంటుపడుతుంది. తద్వారా విద్యార్థులు నష్టపోతున్నారు.

- కానుగంటి రంజిత్ కుమార్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

సానుకూల దృక్పథం ఉండాలి



ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు లేక అనేక సంవత్సరాలు గడిచి పోతుంది. దీంతో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పదోన్నతులు లేకపోవడంతో చాలా మంది ఉపాధ్యాయులు ఎస్జీటీగానే పదవీ విరమణ పొందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, వెంటనే బదిలీలు, ప్రమోషన్లు చేపట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

- రావుల మోహన్, ప్రభుత్వ టీచర్, మాదాపురం

డబుల్ ఇంజన్ సర్కార్ రావాలి


బచ్చన్నపేట: కేక్ కట్ చేస్తున్న బేజాడి బీరప్ప

బచ్చన్నపేట: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉందని రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి రావాలని డబుల్ ఇంజన్ సర్కార్‌తో దేశం, అన్ని రాష్ట్రాలు మరింత అభివృద్ధి చెందుతాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ప్రధాన చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను ముద్రించిన 20 కిలోల కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని, రామ రాజ్య పాలనను కొనసాగిస్తామని తెలిపారు. నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బళ్ల శ్రీనివాస్, నాయకులు చిమ్ముల నరేందర్‌రెడ్డి, దొంతుల చెంద్రమౌళి, పెండెం నాగేష్, గద్ద రాజు, బంగారు మహేష్, జూకంటి గణేష్,పోతుల వెంకటేష్, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన

నర్మెట: ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ పాలనలోనే దేశంలో సుస్థిరపాలన నెలకొందని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. మహాజన సంపర్క్ యోజన కార్యక్రమంలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఆదివారం వెల్దండలో నిర్వహించిన ఇంటింటికి కరపత్రాలు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. పార్లమెంటరీ కన్వీనర్ కొంతం శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, ఓబీసి మోర్చా జిల్లా అధ్యక్షుడు నారాయణ, జనగామ రూరల్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అఫ్జల్, బీజేవైఎం కన్వీనర్ నవీన్, మండల ఉపాధ్యక్షుడు అవినాష్ ఉన్నారు.

ఇంటింటి ప్రచారం

జనగామ రూరల్: బీజేపీ ప్రభుత్వంతోనే రైతులు సుభిక్షంగా ఉంటారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. ఆదివారం మండలంలోని వెంకిర్యాలలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఇటింటి ప్రచారం నిర్వహించారు. నియోజక వర్గ పార్లమెంట్ కన్వీనర్ కొంతం శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీరన్ బల్లా శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తిరుపతి పాల్గొన్నారు.

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

చిల్పూరు: బీజేపీ తోనే తెలంగాణ పూర్తి స్థాయిలో అభివృద్ధి సాధ్యమని పార్టీ నాయకులు వలబోజు బ్రహ్మచారి, ఆవుల సుధాకర్ అన్నారు. మండలంలోని వెంకటాద్రిపేటలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పీఎం నరేంద్ర మోదీ 9ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహిపాల్ రెడ్డి, కనకం సంపత్, కందుకూరు రజనీకర్, తొట్టె అనీల్, చల్ల రజనీకర్‌రెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి


పాలకుర్తి: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ముదిరాజ్‌లు

పాలకుర్తి: ముదిరాజ్ కులస్తులపై ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ముదిరాజ్ యువసేన రాష్ట్ర కార్యదర్శి మదార్, ముదిరాజ్ సంఘం మండల కార్యదర్శి ఎల్లస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు పాలకుర్తి మండలం ఈరవెన్నులో ఆదివారం కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకువచ్చి గ్రామ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల జోలికివస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గ్రామ అధ్యక్షుడు కొంతం రాజయ్య, రామచంద్రు, అంజయ్య, సోమయ్య, సాయిలు, రాజేష్, మహేష్, రవికృష్ణ, సతీష్, అశోక్, సురేష్, భాస్కర్, రాజు, మహేందర్ పాల్గొన్నారు.

చిల్పూరు: ముదిరాజ్‌లను అవమానపర్చిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పేవరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని ముదిరాజ్ సంఘం నాయకులు అన్నారు. మండలంలోని లింగంపల్లిలో ఆదివారం కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ఊరడి రవి, కొంరయ్య, నర్సయ్య, శ్రీనివాస్, బుచ్చిరాములు, బాలరాజు, రాజయ్య, సారయ్య, కుమార్ పాల్గొన్నారు.

జనగామ రూరల్: ముదిరాజ్‌నులను అవమానించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ నిర్మాల రత్నం డిమాండ్ చేశారు. ఆదివారం చీటకోడూర్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేరిపోతుల కుమార్ ఆధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన పాత్రికేయుడిని అవమాన పరచడం సరికాదని వెంటనే క్షమాపన చెప్పాలన్నారు. నాయకులు మారయ్య, మల్లేషం, కుమార్, నీలాద్రి, నరసయ్య, కృష్ణంరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

దేవరుప్పుల: తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఇచ్చే కుట్టుమిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు పోతిరెడ్డి బెల్లీనాలీనారెడ్డి, దుబ్బాక కవితరత్నాకర్ రెడ్డి సూచించారు. ఆదివారం మండలంలోని కడవెండి దొడ్డి కొమురయ్య స్మారక వనంలో రెండో విడత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచిత కుట్టుమిషన్లను వారు పంపిణీ చేశారు. చందన మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్ల ఉమ, ఐకేపీ సీసీ రామచంద్రు, వీఓఏలు భిక్షపతి, పన్నీరు సరళ, మహిళ సంఘాల ప్రతినిధులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేయండి

జనగామ రూరల్: హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లో భాగంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ తోట రాకేష్ కోరారు. ఆదివారం పట్టణంలోని గాయత్రి గార్డెన్‌లో జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాకేష్ మాట్లాడారు. ఆన్‌లైన్ క్విజ్‌లో యువత అధిక సంఖ్యలో పాల్గొనేలా జిల్లా, మండల కమిటీలు సిద్ధం చేసి పంపాలని అన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేశారు. కీసర దిలీప్, దాసరి క్రాంతి, మధు, రాజేష్,అనిల్, ప్రవీన్, హరీష్,యాకన్న పాల్గొన్నారు.

పాలకుర్తి గడ్డపై బీఎస్పీ జెండా ఎగుర వేస్తాం

కొడకండ్ల: పోరాటాల పురిటిగడ్డ పాలకుర్తిలో రాబోయే ఎన్నికల్లో బహుజనుల అండతో బీఎస్పీ జెండాను ఎగురవేస్తామని నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షుడు జిలుకర రవికుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రోజురోజుకు బీఎస్పీ నియోజకవర్గంలో బలోపేతం చెందుతుందని, అత్యధికంగా బహుజనులున్న పాలకుర్తి నియోజకవర్గంలో గడిచిన 70 ఏళ్లుగా అగ్రకులాలకు చెందిన వారే తమ గుత్తాధిపత్యాన్ని చాటుకొంటూ బహుజనులకు రాజ్యాధికారాన్ని దూరం చేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తిలో నీలి జెండా ఎగురడం ఖాయమని ఆయన అన్నారు.

ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం నిర్వహించాలి


మాట్లాడుతున్న దశమంతరెడ్డి

జనగామ రూరల్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవం నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీ దుశ్చర్యను ఖండిస్తూ నేడు ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపాన్ని ప్రజలను తెలుపాలన్నారు. రమేష్, శ్రీనివాస్, ప్రేమలతారెడ్డి, శివరాజ్, జగదీష్ పాల్గొన్నారు.

పార్టీకి పూర్వవైభవం తేవాలి

చిల్పూరు: తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం తేవాలని అందుకు రానున్న ఎన్నికల వరకు ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య పిలుపునిచ్చారు. మండలంలోని చిన్నపెండ్యాలలోని బీవైజే గార్డెన్‌లో ఆదివారం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పుట్ట రజనీకాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ పేరుతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కన బెట్టి కుటుంబపాలన సాగిస్తుందన్నారు. నాయకులు ప్రసాద్‌బాబు, ఇమామ్, వెంకట్రాజ్యం, ఎల్లయ్య గౌడ్, కృష్ణారెడ్డి, ధర్మారెడ్డి, యాకయ్య, కనుకచారి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ సభ్యుడు

తరిగొప్పుల: చేర్యాల మార్కెట్ కమిటీ సభ్యుడు గా నియమితులైన వంగ రామరాజు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఎమ్మెల్యేను సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. అయన వెంట ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

నివాళి



జనగామ: పట్టణానికి చెందిన మున్సిపల్ కార్మికుడు ముస్త్యాల నర్సింహ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, పార్థివదేహానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం చేసి బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

సంతాపం

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లు గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య చిన్న కుమారుడు లోకేష్ దశదినకర్మలో ఎమ్మెల్యే రాజయ్య పార్టీ బృందంతో కలిసి ఆదివారం పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే జఫర్‌గఢ్ గ్రామ శివారు వడ్డెగూడానికి చెందిన తాటికాయల పోచమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె దశదిన కర్మలో ఎమ్మెల్యే పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, జెడ్పీటీసీ సభ్యురాలు ఇల్లందుల బేబి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు ఉన్నారు.

మల్లమ్మ మృతి బాధాకరం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి చైర్మన్ మందపురం ఎల్లగౌడ్ తల్లి మల్లమ్మ మృతి బాధారకరమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఇప్పగూడెంలో ఆదివారం మల్లమ్మ దశదిన కర్మ, సంతాపసభకు ఎమ్మెల్యే హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పరామర్శ

చిల్పూరు: మండలంలోని ఉప్పుగళ్లు గ్రామానికి చెందిన కొడారి లోకేష్ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు భూక్య రమేష్‌నాయక్, చల్లారపు శ్యాంసుందర్, వేల్పుల గట్టేష్ ఉన్నారు.

ఆర్థికసాయం

నర్మెట: మండలంలోని వెల్దండకు చెందిన తమ్మిడి రాములు అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. కాగా, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సూచనలతో టీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బైరగోని రవీందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. పుట్ట నర్సింహులు, బీసీసెల్ అధ్యక్షుడు చేర్యాల సత్యనారాయణ, వార్డు సభ్యుడు పాకనాటి శ్రీను, గూటం మనోహర్, మల్లేషం, తమ్మిడి కరుణాకర్ ఉన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం


మాట్లాడుతున్న ఏఎస్సై రాజమౌళి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రస్తుతం జరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఘన్‌పూర్ ఏఎస్సై బి.రాజమౌళి అన్నారు. ఘన్‌పూర్‌కు జంటపట్టణమైన శివునిపల్లిలో పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులకు ఆన్‌లైన్, సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్‌లో వచ్చే అనవసర మెసేజ్‌లు, లింక్‌లను ఓపెన్ చేయవద్దని, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటీవల ఆన్‌లైన్ మోసాలు అధికంగా జరుగుతున్నాయని, ఫోన్‌లో వచ్చే ఉచిత ఆఫర్ మెసేజ్‌లకు మోసపోవద్దన్నారు. ఎవరికి బ్యాంక్ అకౌంట్ నంబర్లు, ఓటీపీలు షేర్ చేయవద్దని, ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఏదైనా ఫంక్షన్‌లకు ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఇంటి ముందట తాళం వేయవద్దని, ఇంటిలో విలువైన నగలు, నగదు ఉంచవద్దని, లాకర్లలో భద్రపర్చుకోవాలని ఆయన సూచించారు.

ప్రమాదకరంగా కల్వర్టు

- వెల్దండ మీదుగా భారీ వాహనాల దారి మళ్లింపు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

జనగామ రూరల్: వాహనాల రద్దీతో పాతకాలం నాటి కల్వర్టులు కూలితే లేదా ప్రమాదం జరిగితే గాని అధికారులు, స్థానిక నేతలు పట్టించుకునే పరిస్థితి లేదు. జనగామ నుంచి హుస్నాబాద్‌కు వెళ్లే గానుగుపహడ్ క్రాస్ వద్ద గత నెల కల్వర్టు కుంగిపోయి ప్రమాదకరంగా మారింది. దీనిని గమనించిన స్థానికులు, సర్పంచ్ ప్రమాదాలు జరగకుండా వెంటనే పోలీసుల సాయంతో మూసివేశారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి సందర్శించి వెంటనే కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. మూడు నెలల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకోస్తామని తెలిపారు. అయితే రాకపోకలు ఆదే రోడ్డు మార్గంలో ఉండగా గానుగుపహడ్ మీదుగా దారి మళ్లించారు. ఎస్ ఆకారంలో వాహనాలు వెళ్లాల్సి ఉంది. ఆయితే గ్రామ శివారులో ఉన్న మరో కల్వర్టు మీదుగా హుస్నాబాద్-సిద్దిపేటకు వాహనాలు వెళ్తున్నాయి. కేవలం నాలుగు చక్రాల వాహనాలు వెళ్లాల్సిన కల్వర్టు పైనుంచి భారీ లోడ్‌తో లారీలు, టిప్పర్లు వెళ్తుండటంతో అదికూడా కుంగిపోతోంది.

వాహనాల దారి మళ్లింపు..

గానుగుపహడ్ శివారులోని కల్వర్టుకు ప్రమాదం పొంచి ఉండడంతో భారీ వాహనాలు అనుమతించకుండా నర్మెటకు వెళ్లే వాహనాలను గానుగుహడ్, వెల్దండ మీదుగా దారి మళ్లించాలని పోలీసులు, అధికారులు తెలిపారు. అయితే గ్రామం నుంచి వాహనాల రాకపోకలు రాత్రి 2 గంటల వరకు మాత్రమే ఉండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దారి మొత్తం మట్టి రోడ్డు కావడంతో వర్షంపడితే బురదమయంగా మారుతోంది.

ప్రారంభ దశలోనే పనులు..

జనగామ నుంచి హుస్నాబాద్ రోడ్డు గత ఏడాది భారీ వర్షాలకు దెబ్బతింది. కాగా, గత నెల భారీ గుంత ఏర్పడి రాకపోకలు సాగలేదు. దీంతో కల్వర్టు నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేశారు. పనులు త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశించి నెల రోజులు కావస్తున్నా కేవలం మట్టి తొలగింపు ప్రారంభ దశలోనే ఉంది. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మూడు నాలుగు నెలల పాటు పనులు సాగే పరిస్థితి లేదు. దీంతో హుస్నాబాద్, ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలకు అవస్థలు తప్పటం లేదు. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, గ్రామస్తులు కోరుతున్నారు.


గానుగుపహాడ్ శివారులో కుంగుతున్న కల్వర్టును చూపిస్తున్న గ్రామస్తులు


గానుగుపహడ్ క్రాస్‌లో నిలిచిన కల్వర్టు నిర్మాణ పనులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


బచ్చన్నపేట: 1979-80 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు


2009-2010 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు


రఘునాథపల్లి: నాటి ఉపాధ్యాయులతో విద్యార్థులు

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేటలో చదువుకున్న 2009–10 బ్యాచ్ విద్యార్థులు లిమ్రా గార్డెన్‌లో, మండల కేంద్రంలో చదువుకున్న 1979–80 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఎస్‌వీ గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాటి గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1999–2000 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలకు చేరుకొని సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఒకరినొకరు పలకరించుకుంటూ కరచాలనాలతో పట్టరాని ఆనందంతో గడిపారు. చిన్ననాటి చిలిపి పనులను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాల్లో మునిగిపోయారు. తమను విద్యావంతులుగా తీర్చిదిద్ది ఎదుగుదలకు కారకులైన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.